# బ్లాక్ మెయిల్

— పాలంకి సత్య



**"అమ్మాయి ఒక్కగానొక్క పిల్ల. గారంగా పెంచాము. అమ్మాయిని డాక్టర్ని చేద్దామండీ"అంది రాధ.**

"అలాగే. అమ్మాయి డాక్టరయితేనే బావుంటుంది. ఈ రోజుల్లో డాక్టర్లకున్న సంపాదన ఎవరికీ లేదు" అన్నాడు కృష్ణమూర్తి.

తల్లితండ్రుల మాటలు వింటున్న రజని "మీ ఇష్టాలేనా - నా ఇష్టంతో సంబంధం లేదా?" అంది కాళ్లూపుతూ.

"డాక్టర్ అవ్వాలని లేదా? ఇంజనీరింగు చదువుతావా?"

"ఊహూ".

"లాయర్ అవుతావా?"

"బోర్".

"సి.ఎ. చేస్తావా?"

"దొంగలెక్క లెవరు రాస్తారు?"

"మరేమిటి చదువుతావు?"

"బ్యూటీషియన్ కోర్సు. బ్యూటీషియన్ అవడమే నా జీవితాశయం"

"బ్యూటీషియన్ ఏమిటి? జుట్టు కత్తిరించడమంటే మంగలి పని కాదూ?"

"దాన్నెవరూ మంగలిపని అనరు. హెయిర్ డ్రెస్సింగ్ అంటారు. మెడిసిన్ చదవమంటున్నారు - ఎందరు డాక్టర్లు ఈగలు తోలుకుంటున్నారో? ఒక్క బ్యూటీ పార్లర్ ఖాళీ చూపించు."

"వద్దమ్మా రజనీ! సంఘంలో మన గౌరవమేం కావాలి? మెడిసిన్ చదువు. మా అమ్మాయి డాక్టరని చెప్పుకుంటే మాకు ఎంత గౌరవంగా ఉంటుందో!"

"మరి బెస్ట్ కోచింగ్ సెంటర్లో చేరుస్తారా?"

"తప్పకుండా!"

"కంబైన్డ్ స్టడీస్ చెయ్యనిస్తారా?"

"కొంచెం తెలివైన పిల్లలతో చదువుతావా?"

"వాట్ మమ్మీ... నేను తెలివి తక్కువ వాళ్లతో ఫ్రెండ్ షిప్ చేస్తానా?"

"సరే మనింట్లోనే కంబైన్డ్ స్టడీస్ పెట్టుకో."

ఇంట్లో అయితే కొంతవరకూ కూతుర్ని కంట్రోల్ చెయ్యవచ్చని రాధ ఉద్దేశ్యం.

"మరి మనింట్లో కంబైన్డ్ స్టడీస్ అయితే వాళ్లు రాత్రి ఇక్కడే భోజనం చేస్తారు. రాత్రి నిద్ర రాకుండా కాఫీ, టీ....."


"అన్నీ నేను చూసుకుంటానుగా.... నువ్వు డాక్టరయితే చాలు."

కృష్ణమూర్తి ఇల్లు కంబైన్డ్ స్టడీ సెంటర్‌గా మారింది. రాధ కూతురి ఫ్రెండ్స్‌కి అన్నీ అమర్చి పెట్టే మనిషిగా మారింది.

రాత్రి గట్టిగా మ్యూజిక్ వినిపించింది.

"రజనీ! చదువుకోడం లేదా?" రాధ అడిగింది.

"చదువుకోక ఏం చేస్తున్నాను? మ్యూజిక్ వింటూంటే మనస్సు ప్రశాంతంగా ఉంది. చదివింది బాగా బుర్ర కెక్కుతుంది. మెడిసన్ చదవమని



# నైమిశం

**నీలంరాజు లక్ష్మీ ప్రసాద్**

పన్నెండుగురు నూరిస్తానీయులు కొండ దారుల మీదుగా పయనించి, కాబూల్ నగరంలో తమతో తెచ్చిన వెన్నను అమ్ముకున్నారు. ఆ విధంగా వచ్చిన డబ్బును జేబుల్లో నింపుకొని, మార్కెట్‌లో అటు ఇటూ తిరుగుతుండగా ఒక దుకాణంలో చక్కటి తోలుతో చేసిన బూట్ల జతలు కనిపించాయి. అంత సుందరమైన బూట్లు వారంతకు ముందు కనీవినీ ఎరుగరు.

ఒక్కొక్క నూరిస్తానీ ఒక్కో జత కొనుక్కున్నాడు. ఆ బూట్లను తీరా తమతమ కాళ్లకు తొడుక్కున్న తర్వాత, ఎవరి బూట్లను వారు సంపూర్తిగా అన్ని కోణాల నుండీ చూచుకోవడం సరిగా కుదరడం లేదని గ్రహించారు. కానీ తమ కొత్త బూట్లని తనివితీరా చూచి ఆనందించాలనే కోరిక బలీయమై పన్నెండుగురూ చక్రాకారంగా కాళ్ల ముందుకు చాపి, అందరూ అన్ని బూట్లను చక్కగా చూచే వీలు కల్పించుకున్నారు.

గంటలు గడిచిపోతున్నాయి. బూట్లను చూచుకుంటూ సైకిల్ చక్రం ఇనుప తీగెల్లాగ, ఈ కాళ్లు చాచుకొని వీరు ఎందుకిలా కూచున్నారో చూచేవారికి అర్థం కాలేదు. పైపెచ్చు నూరిస్తానీల మోహాల్లో సంతోషం కూడా లేదు.

ఎవరో వారివద్దకు వెళ్లి, "మీరు లేచి నుంచోకుండా ఎందుకిలా కూచున్నారు? మీ నూరిస్తాన్‌లో ఇలాగే వ్యవహరిస్తుంటారా?" అని అడిగారు.

"నూరిస్తాన్‌లో మేమిలా ఉండం. కానీ కాబూల్‌కు వచ్చి కొత్త బూట్లు కొనుక్కున్నప్పుడు మేమిలా చేస్తాం" అని తిక్క సమాధానమిచ్చారు.

తాము వేసుకున్న బూట్లను మెచ్చుకుంటూ, వాటి అందానికి మురిసిపోతూ, అవి అన్నీ కూడా ఒకే నమూనాలో ఉండడం మూలాన, కొంత సేపటికి ఏ బూట్లు ఎవరి కాళ్లమీద ఉన్నాయో స్పష్టంగా తెలియక, తమ కాళ్లేవో కూడా తెలియని అయోమయంలో పడి. లేచి నుంచోడానికే భయమై, కదలకుండా అలాగే ఉండిపోయామని చెప్పుకున్నారు!

"ఈ విషయాన్ని నేను సులభంగానే పరిష్కరించగలను. కాస్త ఆగండి" అంటూ ఒక కాబూలీ ఓ కర్ర తీసుకువచ్చాడు. ఆ కర్రతో ఒక్కొక్క నూరిస్తానీకి వీపుమీద ఒక్కో దెబ్బ వడ్డించాడు. దెబ్బకు దయ్యం వదిలినట్లు కుయ్యోమంటూ వాళ్లందరూ ఒకరి తర్వాత ఒకరు చకచకా లేచి నుంచున్నారు.

సజీవప్రాణి ఏదైనా ఎవరి ఇంటికి చెందిందో సరిగా తెలియనప్పుడు, నూరిస్తానీయులు ఒక దెబ్బవేసి చూస్తారు; అప్పుడు అది ఎవరి వద్దకు పరిగెడుతుందో దానిని బట్టి అది వారిది అని తెలుసుకుంటారు. నూరిస్తానీయులకు ఈ సంప్రదాయం ఇలా ప్రారంభమైంది అనుకుంటూ ఉంటారు.

పల్లె ప్రాంతాల్లో నాగరికతకు దూరంగా భగవంతుడితో మాత్రమే సంబంధం కలిగి జీవనం సాగించే నూరిస్తానీయులు తమ మనసులు చిలికినందువల్ల వచ్చే వెన్నవంటి ప్రేమను భగవదర్పితం చేసే బదులు, కాబూల్ పట్టణానికి వచ్చి అక్కడ వెన్నను విక్రయించి, తద్వారా గడించిన డబ్బుతో ప్రపంచ వ్యామోహంలో పడి, తమకు నిజానికి అవసరంలేని బూట్లు కొన్నారు. అవి ధరించిన తరువాత వాటి అందచందాల భ్రమలో పడి, సంసార చక్రంలో బందీకృతులై, తమ కాళ్లేవో తాము గుర్తెరగని స్థితిలో చతికిలబడ్డారు. కర్రదెబ్బ ద్వారా బాధ, దుఃఖం కలిగినప్పుడు కానీ తామెవరో, తమ కాళ్లేవో కనుగొనలేకపోయారని ఈ ఉపదేశ కథ సారాంశం.

---

ఎందుకు చెప్పారు? చదువుకునే వాతావరణం కల్పించలేకపోతే నన్ను ఎమ్‌సెట్ రాయమని కూడా చెప్పకండి."

"సరే మ్యూజిక్ వింటే విను, కానీ చదువు మాత్రం నెగ్లెక్ట్ చెయ్యొద్దు."

"రాత్రి తెల్లవార్లూ చదువుతాను సరేనా!" మ్యూజిక్ వాల్యూం పెంచుతూ అంది రజని.

రాధ మాట్లాడకుండా వచ్చేసింది.

✡ ✡ ✡

రాధ ఎంత తాపత్రయపడినా, కృష్ణమూర్తి ఎంత ఖర్చు పెట్టినా రజని ఎమ్‌సెట్‌లో ర్యాంకు తెచ్చుకోలేదు. తెచ్చుకోనందుకు బాధపడనూ లేదు.

"మొదటిసారే ఎవరూ పాసవరు. ఈసారి ఫుల్‌టైం కోచింగ్ పెట్టించండి.... తప్పకుండా సెలెక్టవతాను."

ఫుల్ టైం కోచింగ్‌లో చేరింది రజని. ఆమె టి.వి. చూడ్డానికి కానీ, ఫ్రెండ్స్‌తో తిరగడానిక్కానీ అభ్యంతర పెట్టడానికి లేదు.

"ఎప్పుడూ చదువుతుంటే తలనొప్పి వస్తుంది. కొంతసేపైనా రిలాక్స్ కావాలి. లేకపోతే తల వేడెక్కి ఏదీ బుర్రకెక్కదు."

గట్టిగా ఏం చెప్పడానికి లేదు తల్లితండ్రులకి.

"మెడిసన్ చదవమనీ, ఎమ్‌సెట్‌కి బాగా ప్రిపేర్ అవమనీ ప్రాణం తీసింది మీరే. బ్యూటీషియన్ కోర్సు చేసి ఉంటే ఈ పాటికి ఊరంతా నా పేరు మారుమోగిపోతూ ఉండేది. కూతురు డాక్టరవాలని కోరిక ఉంటే అందుకు తగిన సదుపాయాలన్నీ సమకూర్చద్దా? రిలాక్సేషన్ లేకుండా ఎలా పని చెయ్యడం?"

పాఠకులు సరిగ్గా ఊహించారు. రజని రెండోసారి కూడా ఎమ్‌సెట్‌లో ర్యాంకు తెచ్చుకోలేదు.

కానీ తల్లితండ్రులకు కూతురు డాక్టరు కావాలన్న కోరికను బ్లాక్‌మెయిల్ చేస్తూ రెండేళ్లు హాయిగా గడిపేసింది.

పిల్లలని మరీ దండించడం తప్పే. కానీ స్పేర్ ది రాడ్ అండ్ స్పాయిల్ ది చైల్డ్ కూడా చాలా చోట్ల వర్తిస్తుంది.